దివ్యాంగులను ప్రోత్సహించాలి

దివ్యాంగులకు వీల్‌చైర్లు, ఇతర పరికరాలు అందజేసిన కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- దివ్యాంగ విద్యార్థులకు పరికరాలు అందజేత

జగిత్యాల, మార్చి 15: దివ్యాంగులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల(ఓల్డ్) హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా సమగ్ర శిక్ష అభియాన్, అలీంకో కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. దివ్యాంగ విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రాముతో కలిసి పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా ఈ పరికరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. చిల్డ్రన్ స్పెషల్ నీడ్స్ స్కూల్‌లో చదువుతున్న వైకల్యం ఉన్న 120 మంది విద్యార్థులకు అలింకో కార్పొరేషన్ ద్వారా సుమారు రూ. 10 లక్షల విలువైన పరికరాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీడబ్ల్యూవో నరేశ్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఈఈలు, డీఈలు, ఏఈలతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా అభివృద్ధి పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రారంభ దశలో ఉన్న పనులను ఏప్రిల్‌లోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఈనెల చివరిలోగా పూర్తి చేసి, బిల్లులు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఆర్డీవో రఘువరుణ్, డీపీవో మదన్ మోహన్, డీఈ, ఈఈలు పాల్గొన్నారు.

ఏఐతో విద్యా బోధన సులభతరం

ఏఐ ద్వారా విద్యా బోధన సులభతరం అవుతుందని కలెక్టర్ బీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 21 ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల, మార్చి 15: శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం సరికాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి యావత్ తెలంగాణ ప్రజల పక్షాన శాసనసభలో తన గొంతుకను వినిపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ తప్పిదాలను కప్పి పుచ్చుకునేందుకు స్పీకర్‌ను పావుగా వాడుకుంటున్నదని ఆరోపించారు. నాలుగు కోట్ల ప్రజల పక్షాన వినిపించే గొంతుకలను ఈ విధంగా సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. తమ పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఇలాంటి చౌకబారు చర్యలకు దిగుతున్నారని మండిపడ్డారు. జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చీటి వెంకటరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

రాయికల్, మార్చి 15: ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి బీఎస్ లత కోరారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆమె అధికారులతో ఎల్ఆర్ఎస్ ఫీజు, ఇంటి పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 1000 చెల్లించిన వారితో ఫోన్‌లో మాట్లాడి ఈనెల 31లోగా మొత్తం రుసుం చెల్లిస్తే 25% రాయితీ వర్తిస్తుందని తెలిపారు. రాయికల్ పట్టణంలో ఎల్ఆర్ఎస్ రుసుం ఇప్పటి వరకు 25 మంది రూ. 8 లక్షలు చెల్లించారన్నారు. ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినారు. ఈ సమావేశంలో కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఖయ్యూం, మేనేజర్ వెంకటి, టీపీవో ప్రవీణ్‌కుమార్, ఏఈ సీవీ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, మార్చి 15: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెన్షన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు శనివారం ధర్మపురి పట్టణంలోని గాంధీచౌక్ వద్ద నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను పక్కన పెట్టి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టే పని పెట్టుకున్నదన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పిరికి పంద చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేశ్‌కుమార్, ఇందారపు రామన్న, సంగి శేఖర్, వొడ్నాల మల్లేశం, ఎల్లాగౌడ్, అనంతుల లక్ష్మణ్, చీర్నేని నర్సయ్య, వేణు, యూనుస్, అశోక్, మహేశ్, రాజన్న, రాజిరెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రంలో తనిఖీలు

ఇబ్రహీంపట్నం, మార్చి 15: గోదూర్‌లోని మీ సేవ కేంద్రం నిర్వాహకుడు సరిఫికేట్ల నమోదుకు అధిక రుసుం వసూలు చేస్తున్నాడనే ఆరోపణలతో శనివారం తహసీల్దార్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మీ సేవ కేంద్రంలో సర్టిఫికేట్ల కోసం వచ్చిన వారి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. కాగా, ప్రతి సర్టిఫికేట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను మీ సేవ కేంద్రం లోఏర్పాటు చేయాలని నిర్వాహకుడికి సూచించారు. అధిక రుసుం వసూలు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ రమేశ్, తదితరులున్నారు.

జేఎన్టీయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాశాల అధ్యాపకులు

కొడిమ్యాల, మార్చి 15: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూలో శనివారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి డీఆర్డీవో రఘువరన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి వెంకట్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

పుస్తె, మట్టెలతో పాటు నిత్యావసర సరుకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

మల్లాపూర్, మార్చి 15: మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి నీల రవళి వివాహం నిశ్చయం కాగా, మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్టు సభ్యులు పుస్తె, మట్టెలతో పాటు వంద మంది భోజనానికి సరిపడా సరుకులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం, నాయకులు ముద్దం సత్యనారాయణ, చిట్యాల లక్ష్మణ్, రుద్ర రాంప్రసాద్, సోమ అశ్విన్‌కుమార్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, లక్ష్మణ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

రాయికల్, మార్చి 15: మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాయికల్‌లోని ప్రగతి ఉన్నత పాఠశాల పస్తం విష్ణు 100 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 23న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో విష్ణు పాల్గొంటారని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ తెలిపారు. విష్ణును కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, పీఈటీ మహేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతుల ప్రదానం

ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల, మార్చి 15: పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాన్షీరాంకు నివాళి

మెట్‌పల్లి, మార్చి 15: బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరుమంతుల సురేందర్, నరేందర్, కురమ దేవయ్య, స్వామి, ఉపేందర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థి ప్రతిభ

జగిత్యాల(సారంగాపూర్), మార్చి 15: మెట్‌పల్లి పట్టణంలో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో బీర్పూర్ మండలం తుంగూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పూడూరి ప్రణీత ప్రతిభ చూపి ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రణీతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పెద్దాపూర్ జాతరకు పటిష్ట బందోబస్తు

బందోబస్తు నిర్వహణపై పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

మెట్‌పల్లి రూరల్, మార్చి 15: పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం జరిగే బోనాల జాతరకు కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టాలని ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్‌లో జరుగుతున్న జాతర ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలు, బందోబస్తు, తదితర అంశాలపై సమీక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఇక్కడ మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేశ్, ఎస్ఐలు శ్రీకాంత్, శ్యామ్‌రాజ్, నవీన్ తదితరులున్నారు.

దుర్గకు నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థికి ఆర్థిక సాయం

జగిత్యాల రూరల్, మార్చి 15: జిల్లా కేంద్రంలోని కనగాల సింధు–శ్యామ్ కుమార్ దంపతుల కూతురు దీపిక బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న కండ్లపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రూ.21,500, విద్యార్థులు రూ. 24,700 సేకరించి, పాఠశాలలో పదో తరగతి చదువుతున్న దీపిక అక్క దుర్గకు అందజేశారు. ప్రిన్సిపాల్ సరితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, ఉపాధ్యాయులకు దీపిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఫోన్ పే నంబర్ 93903 20206 ద్వారా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.

మండలాధ్యక్షుడిగా సత్యనారాయణ

కథలాపూర్, మార్చి 15: బీసీ సాధికారిత సంఘం కథలాపూర్ మండలాధ్యక్షుడిగా గంభీర్‌పూర్‌కు చెందిన కాల్వ సత్యనారాయణను నియమిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా తాండ్రాయలకు చెందిన వంగ మహేందర్ యాదవ్‌ను నియమించారు.

బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో శిక్షణ

జగిత్యాల టౌన్, మార్చి 15: జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్‌లో గల స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో బ్యాకింగ్, ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 15 నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 12న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తామని వెల్లడించారు. వివరాలకు ఫోన్‌నంబర్ 0878–2268686లో సంప్రదించాలని సూచించారు.

ఇసుక డంపుల పట్టివేత

మల్లాపూర్, మార్చి 15: వీవీరావుపేట గ్రామ శివారులో అక్రమంగా ఇసుక నిల్వ ఉంచారనే సమాచారంతో శనివారం రెవెన్యూ అధికారులు దాడులు చేశారు. సుమారు 50 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్లు ఆర్ఐ సురేశ్‌కుమార్ తెలిపారు.



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి నీరజ, నాయకులు

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మేడిపల్లి, మార్చి 15: మేడిపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప, మార్కండేయ ఆలయ ఆవరణలో, మాల సంఘం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శనివారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీవో నీరజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు బొంగోని రాజాగౌడ్, ఉరుమడ్ల నర్సయ్య, తేలు నరేశ్, అంగడి ఆనంద్‌కుమార్, నాయకులు చేపూరి నాగరాజు, రావు శ్రీనివాస్ రావు, గోపు రాజిరెడ్డి, పుప్పాల కొమురయ్య, శ్రీపతి దామోదర్, బద్దం వినయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి యంత్రాలు అందజేత

కొడిమ్యాల, మార్చి 15: మండలంలోని రామ్‌సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కోసం డబ్బుతిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్‌రెడ్డి శనివారం రెండు నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయుడు తైదల అంజయ్య, మాజీ ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, శ్రీనివాస్, బైరి సంజీవ్, కొలకాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కత్తితో పొడిచి.. పెట్రోల్ పోసి నిప్పంటించి

- ఆస్తి కోసం తండ్రిని చంపిన కొడుకులు, కూతురు, అల్లుడు

జగిత్యాల, మార్చి 15 : ఆస్తికోసం కన్న తండ్రినే కత్తితో పొడిచి.. పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన ఘటన జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పొలాస గ్రామానికి చెందిన పడాల కమలాకర్(60) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన లలిత, జమున అనే ఇద్దరూ అక్కాచెల్లెళ్లను పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య జమునకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉండగా, కూతురుకు వివాహం జరిగింది. రెండో భార్యకు పిల్లలు లేరు. కమలాకర్ ఇటీవల మరో మహిళను ఐదు నెలల కిందట కర్నాటక రాష్ట్రం బీదర్ నుంచి మూడో పెళ్లి చేసుకుని తీసుకువచ్చి అదే గ్రామంలోనే వేరే ఇంటిలో నివాసం ఉంటున్నాడు. అయితే, మూడో భార్యకు పిల్లలు పుడితే ఆస్తి పోతుందని మొదటి భార్య పిల్లలకు, కమలాకర్‌కు గొడవలు జరుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరు కొడుకులు పడాల రంజిత్, పడాల చిరంజీవి, కూతురు శిరీష, అల్లుడు శోభన్‌బాబు కలిసి పడాల కమలాకర్ ఉంటున్న ఇంటికి వెళ్లి అతనితో గొడవపడి మొదట కత్తితో దాడి చేశారు. తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించారు. గమనించిన స్థానికులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ దవాఖనకకు తరలించగా పరిస్థితి విషమించడంతో కమలాకర్ మృతి చెందాడు. ఆ కేసులో నిందితులు రూరల్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం. మృతుని తమ్ముడు రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు.

హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి నీరజ, నాయకులు

ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు

మెట్‌పల్లి/మారుతీనగర్, మార్చి 15: మెట్‌పల్లి పట్టణంలోని వాసవిగార్డెన్స్‌లో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని, ధ్యానానికి సంబంధించి సహజ మార్గవిధానాన్ని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తోట హరికృష్ణ, మంచాల కృష్ణ, కో–ఆర్డినేటర్ పడిగెల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, సౌడాల కమలాకర్, ఏలేటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పరికరాలు అందచేత

కొడిమ్యాల, మార్చి 15: మండలంలోని పూడూర్ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు శనివారం రూ. లక్షా 90 వేల విలువైన వాటర్ ప్లాంట్, శీతల యంత్రం, సీసీ కెమెరాలు, పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అలాగే, పాఠశాల ఆవరణలో అస్తవ్యస్తంగా ఉన్న క్రీడా మైదానాన్ని చదును చేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అలీం, గణేశ్, లక్ష్మణ్, నాయకులు రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి, ఐలయ్య, అజయ్‌రెడ్డి, అనిల్, సతీశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్యాల(కొడిమ్యాల), మార్చి 15: మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం శిలాఫలకం ఆవిష్కరించారు. ముత్యంపేట గ్రామంలో శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. సర్వాపూర్ గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బీజేపీ నాయకులు గాజుల మల్లేశం, బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామి, రవి పాల్గొన్నారు.

తలనీలాల ఆదాయం @ రూ. కోటి 46 లక్షలు

మల్యాల(కొడిమ్యాల), మార్చి 15: కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పోగు చేసిన తలనీలాలను శనివారం ఆలయ ఆవరణలో తూకం వేశారు. 1422 కిలోల 220 గ్రాములు ఉన్నట్లు ఆలయ ఈవో శ్రీకాంతరావు తెలిపారు. కిలోకు 10,300 చొప్పున రూ. 1,46,48,866 ఆదాయం సమకూరినట్లు చెప్పారు. తలనీలాలను హైదరాబాద్‌లోని మదర్ హ్యూమన్ హేర్ సంస్థ దక్కించుకున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మక్క పంట పరిశీలన

మేడిపల్లి, మార్చి 15: మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో మక్క పంటను శనివారం జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, మక్క పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. మక్కకు సోకే తెగుళ్ల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ తిరుపతినాయక్, మండల వ్యవసాయాధికారి ఎండీ షాహిద్ అలీ, ఏఈవోలు మంజుల, సృజన, రైతులు తిరుపతిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో రఘువరన్

మల్యాల(కొడిమ్యాల), మార్చి 15: మల్యాల మండల కేంద్రంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను శనివారం డీఆర్డీవో రఘువరన్ పరిశీలించారు. 160 మంది కూలీలు పనులు చేస్తుండగా, కూలి సగటున రూ. 300 వచ్చేలా కొలతలు తీయాలన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రథమ చికిత్స పెట్టె, తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఏపీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కామన్ మందు పంపిణీ

కోరుట్ల రూరల్, మార్చి 15: మండలంలోని ధర్మారం గ్రామంలో కాముడి పౌర్ణమిని పురస్కరించుకొని కామన్ మందు (సర్వరోగ నివారిణి)ను శుక్రవారం రాత్రి గ్రామస్తులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కొంగరి మల్లారెడ్డి కుటుంబసభ్యులు వంశపారంపర్యంగా మందు తయారు చేసి కాముని పౌర్ణమి రోజున రాత్రి గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నారు. కాగా, సుమారు 5 వేల మందికి పైగా మందు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

'పది' విద్యార్థులకు ఫోన్-ఇన్

జగిత్యాల టౌన్, మార్చి 15: జగిత్యాల మండలం జాబితాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం ఫోన్–ఇన్ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల్లో, సబ్జెక్ట్ పరంగా సందేహాలుంటే నివృత్తి చేసుకోవడానికి ఫోన్ నంబర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోషులను శిక్షించాలి

జగిత్యాల, మార్చి 15: సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన వారిని గుర్తించి అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. నాగునూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల శేఖర్, మహ్మద్ రహీం, జిల్లా అధ్యక్షుడు మీసాల లింగం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపెల్లి లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అరికిల్ల నవీన్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ మెడపట్ల మనోహర్, నాయకులు రమేశ్, శంకర్, లవన్, గంగాధర్, శంకర్, జలందర్, రాజేందర్, రాహుల్, రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 ఫలితాల్లో బీర్పూర్ వాసి ప్రతిభ

జగిత్యాల(సారంగాపూర్), మార్చి 15: బీర్పూర్ మ